Reg No 1118 215816 విడివత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder K NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Friday, 20-8-43 No. 119

నూలు, వస్త్రములకు గరిష్టధరలు

సరుకువిడుదలకు గడువు హెచ్చింపబడదు

నూలు, వస్త్రముల గరిష్ఠధరల వివరము

గుడ్డ రకు	పెద్దల్పు (ఇంచీలు)	పొడుగు (గజాలు)	తూకం (పౌనులు)	పడుగు నూలు నెం.	పేక నూలు నెం.	రీడ్ (Reed)	పిక్కు (Picks)	నిర్ణయింపబడిన ధర.
1. చలవ మల్‌మల్	43	20	—	40	50	52	44	రూ. 12 7 0 తానుకు
2. కోరాలాంగ్‌క్లాత్	43	38	—	30	40	64	64	,, 27 4 9 ,,
3. కోరా లెపరుడు గుడ్డ	43	38	11½	20	22	48	48	,, 25 5 6 ,,
								లేక పౌ॥ 2 8 0 ,,
4. కోరా ధోవతులు	44	10	—	70	90	64	56	రు. 7 12 9 ,,
5 చలవ లాంగ్‌క్లాత్	38	40	—	20	30	56	48	,, 21 7 8 ,,
6. కలర్డు పాప్లిను	29	20	—	40	40	80	48	,, 12 10 9 ,,
7. చలవ స్కెర్ట్ ధోవతులు	46	8	—	70	90	64	52	,, 6 7 8 ,,
8 రంగు చీరలు	42	5	—	20	30	40	32	,, 3 2 9 ,,
9 చలవ మల్‌మల్	48	20	—	32	36	64	44	,, 18 2 6 ,,
10. కోరాడ్రిల్	27	40	14½	12	10	75	42	,, 24 6 0 ,,
								లేక పౌ॥ 1 10 9 ,,
11. కోరా లాంగ్‌క్లాత్	43	38	11	12	10	48	44	రు. 24 6 0 ,,
12. చుడీస్	44	లేక 45	22½	8	14	14	40	36 ,, 14 10 0 ,,

బొంబాయి, ఆగస్టు 19:—

టెక్స్‌టయిలు కంట్రోలు బోర్డువారి అంగీకారముతోను, ఇండియా ప్రభుత్వమువారి ఇండస్ట్రీసుసివిల్ సప్లయిశాఖ అనుమతితోను టెక్స్‌టయిలు కమిటివారు ఈ క్రింది ప్రకటన గావించియున్నారు:—

టెక్స్‌టయిలు కంట్రోలుబోర్డు ఉపసంఘము సలహాలనుసరించి ఈ క్రింది పట్టిక నాధారమును మార్కెటులో అధికముగా చలామణి యగుచున్న కొన్నిరకముల నూలుకును, బట్టలకును గరిష్ఠధరలు నిర్ణయింపబడినవి. బోర్డువారు ఈ పట్టికను వీలైనంతవరకు, సాధ్యమైనంత త్వరలో విస్తరించి మార్కెటులో విస్తారముగా చలామణి యగుచున్న రకముల నన్నిటిని చేర్చెదరు.

నిల్వలనుండి నిముడలయగు సరుకు యొక్క గరిష్ఠధరలు ఈ క్రింది విధముగా నుండును. బట్టలను నూలును ఈ ధరలకు గాని, చిల్లరగానైనచో రవాణా ఖర్చులు, ఇతర ఖర్చులుపోను, భారతదేశమంతట గరిష్ఠధరలకు 100 కి 15 వంతులకు మించకుండా గాని అమ్మనలెనని అంగీకరింపబడినది. ఖర్చులు 100 కి 5 వంతులు మించవు. కనుక గరిష్ఠధరకు 100 కి 20 వంతులు మించకుండ అమ్మనలెను.

కాంట్రాకు సరుకుల ధరలు:

1943 సం॥ ఆగస్టులోను, తదనంతరము కు డెలివరి చేయుటకు కాంట్రాక్టు జరిగి ఈ కాంట్రాక్టు ప్రకారము డెలివరికాని సరుకుల విషయమున, ఈ ప్రకటన తేదీ అనంతరము డెలివరి చేయ పడు సరుకుల ధరలన్నియు పైని ఉదహరింపబడిన గరిష్ఠ ధరలకు తగ్గించుటకు గూడ అంగీకరింపబడినది. మిల్లుల నుండి ఈ సౌకర్యములు పొందు వర్తకులు తమవద్ద కొనువారికిగూడ యిట్టి సౌకర్యము లిచ్చునట్లు చూచుటకు టెక్స్‌టయిలు బోర్డువారు ఒడంబడిరి. కనుక ప్రజలకు వైధరల పై సరుకు వెంటనే సరఫరాయగును.

నూలు ధరలు

10 పౌనుల కట్టల ధర.

1. 10 వ నెంబరు మార్కెటు	రు.	18–10–6
2. 20 ,, ,,	రు.	17–8–9
3. 30 ,, ,,	రు.	21–7–8
4. 40 ,, (ఇండియను)	రు.	28–5–6

స్వభుత్వమువారు అమ్ముదురు

నిలవసరకు విక్రయము విషయమై ఈ తేదీనుండు నిర్ణయింపబడిన తారీఖులను మార్చుటకు ప్రభుత్వము వారు నిరాకరించిరి. బదులు, తమ సరుకుల నమ్ముటకు నర్హతలేని ప్రయత్నించినను ఆగస్టు 31 తేదీన విప్పనిబట్టలతేళ్లు, నూలుతేళ్లు వారి వద్ద నుండుట తటస్థింపవచ్చును. ఇట్టి బట్టను

(4 వ పేజి చూడుడు)

జపానును నిరోధించాలంటే భారత స్వాతంత్ర్యం ఇవ్వాలి

శ్రీ జె. జె. సింగుగారి ప్రబోధం

'పిక్' అనే అమెరికాపత్రికలో సర్దారు జె. జె. సింగుగారు భారత స్వాతంత్ర్య ప్రాముఖ్యాన్ని గురించి ఈ క్రిందివ్యాసం ప్రకటించారు. శ్రీ సింగుగారు భారతదేశంలో మహాత్మ గాంధి, జవహర్‌లాల్ నెహ్రూ గార్లతో చాలాకాలం భారతస్వాతంత్ర్యంకోసం కలిసి పనిచేశారనీ, కొన్నిసంవత్సరాలుగా అదేపనిని ఇప్పుడమెరికాలోవుండి సాగిస్తున్నారని పైపత్రిక ఈపోల్చారం గా వ్రాసింది.

ఆసియాఖండంలో మిత్రమండలివారు జపానుమీద యుద్ధానికివెళ్లే విషయంలో ఇండియా దేశం ప్రబలమైనప్రాముఖ్యతను వహిస్తున్నది. ఇండియా తూర్పు పరిసరాల్లో బర్మావున్నది. బర్మాకు పక్కనే చీనా వున్నది. చీనాలో అనేక స్థలాలనుండి చాలా సులభంగానే జపానుమీద బాంబులు వేయవచ్చును. జపాను చీనా పసుక్కిలి చేరువగానేవుంది. మిత్రమండలి వారు చీనా సముద్రతీరములో ప్రవేశించగలిగినయెడల జపానుకు చేరిన దీవులమీద అటూయిటూ కూడా బాంబులను వేసి నామరూపాలు లేకుండా వాటిని నాశనం చెయ్యవచ్చును. ఒక దీని తరువాత మరొకదీని వశపరచుకుంటూ అమెరికాసేన జపానుకు చేర్లవలెనంటే దానికి చాలా కాలంపట్టుకుంది. ధనవ్యయంకూడా చాలా అధికమవుతుంది. అమెరికా సైనికులు చాలా మంది యుద్ధంలో హతులుకాక తప్పదు. అని అందరున్నూ కూడా అంగీకరించారు. దీనికి పరిష్కారమేమంటే ఏడు నెలల క్రితమే కుదాల్‌కెనాల్ అమెరికావారి వశమయింది కాని ఈ ద్వీపం జపాను ప్రధాన దీవుల కింకా చాలా దూరంలోనే వుంది.

చైనామీదుగ జపానుకు

గనక మెట్టదారికి జపానును చేరవలెనని అందరూకూడా అంగీకరించారు. జపానుకు రష్యా చీనా యీ రెండు దేశాలు న్నూ మనుమన్మందు కోస్తా ఆంధ్రులు రాయలసీమ కివ్వవలసినవిగా, అట్లు జలుగునరకూ తతరర కార్యక్రమముల నన్నిటిని నిలిపివేయుంచవలెననియూ కోరి. నాయకులు సమాధాన మొసంగుచూ, సోదరాంధ్రులు గా రాయలసీమవాసుల అభివృద్ధికై సర్ విజయగారు కంకణము కట్టుకొనినారనియూ, శతాబ్దమునుండి తీరని సమస్యయగు తుంగభద్ర ప్రాజెక్టు సమస్య ఆంధ్రసోదరుల ఐక్యభావముతో, సహకారముతో, ఇరవుంచు పిద్ధించి తీరవలసియున్నదనూ, ఇతర వాంఛితములు నంతవరకూ నిలిపియుంచుట ప్రాజ్ఞులకాదని వ్యక్తపరచిరి. క్షామనివారణ కార్యక్రమమును "ఆంధ్రమహాసభ" అనుపేరుతో కాక, స్థానికముగా వ్యక్తులేని ఒక నివారణ సంఘముద్వారా జరపించవలెనని మృత్యుంజయ శాస్త్రిగారు సూచించిరిగాని ఈ సూచనను వీరు అంగీకరించలేదు.

వర్కింగు కమిటీ సమావేశపు వదంతి

సర్ ఎ. ఆర్. మదల్యారు ఆశ్చర్యము

బెజవాడ, ఆగస్టు 20:—

సర్ ఎ. రామస్వామిమదల్యారుగారు, ఇండియాప్రభుత్వము సప్లయి సభ్యులు అగాఖాను పాలసులో గాంధిగారు కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యుల సమావేశము జరిగినట్లు తనకేమీ తెలియదనిరి. ఈ విషయము కొన్ని పత్రికలలో యిటీవల ప్రకటింపబడెనని తెలుపగా, తనకిదే మొదటి సారి తెలియడమని తెప్పిరి.

సర్ రామస్వామిమదల్యారుగారు తన కనుహరుడు డా॥ కృష్ణస్వామి గారితో కూడ మదరాసునకు బెజవాడ మీదుగ పోయిరి.

"తుంగభద్ర ప్రాజెక్టే రాయలసీమ కరువు పోగొట్ట గలదు"

దత్తమండలాల కరువుపూర్తి తెలపగ, ఆ ప్రాంతాల కరువు పోగొట్టుటకు తుంగభద్ర ప్రాజెక్టు పూర్తిచేయుట ఒక్కటే సాధనము. యుద్ధానంతరమువరకు పెద్ద కట్టడములు జరుగ జీరవు కాని, యీలోగా ప్రాజెక్టు ప్రారంభికార్యాలు జరుగుచున్నవనిరి.

సర్ ఎ. ఆర్. మదల్యారు పత్రికావిలేఖరులతో ఆహార సమస్యగూర్చి మాట్లాడుచు, ఇంగ్లాండులో ఆహార పదార్థములు పంపకము సులభముగా జరిగి, సమస్య పరిష్కరింపబడెననియు, అద్భుతచర్యల ద్వారా వస్తువులు విదేశాలనుండి దిగుమతి అగునకు కనుక రేపులలో సంఖ్యల బట్టి సరకు కంట్రోలు చేయవచ్చును. కాని ఇండియాలో అట్లు కాదనిరి. ఎంతపంచునో ఎందరికెంత కావాలో సరిగా తెలియదు.

ఆంధ్రదేశములో డిశంబరు సరికి ప్రొద్దు పంటలు వస్తాయి కనుక రేట్లు జిల్లాలకు యిబ్బంది యుండదు కాని తిరువాంకూరు కొచినులను కొపాడాలనిరి.

జాగ్రతగా వుండండి



...కొంతమంది వర్తకులు ఆఫ్‌గన్ స్నోఖాళీ బుడ్డను పోగుచేసి, వాటిని యేదోనాశకంస్నోతో నింపి ఆఫ్‌గన్ స్నో అని అమ్ముతున్నారు. ఈ అక్రమ అభ్యాసమునుండి మిమ్ము కాపాడుటకు సాధారణంగా గాజుబుడ్లను ప్రత్యేక కార్టన్సుతో ప్యాకుచేసి, యివ్వడు నలుపు, తెలుపులో మా ఇ. ఎస్. పి. సీలు, బొమ్మలో చూపిన మాదిరి అంటించుచున్నాము. ఆఫ్‌గన్ స్నోను కొనేటప్పుడు యీ సీలు, ప్యాకింగు కదల్చకుండా వున్నది లేనిదీ చూచి మరీకొనండి.

Manufactured by:
E. S. PATANWALA, BOMBAY.12.
SOLE AGENTS:—

PATANWALA LTD.
BOMBAY. 3.

వారాంతంలోపల పడమటి ఐరోపావైగా దండయాత్ర

క్విబెక్, ఆగస్టు 19:—

అచ్చగా విమానబాంబులవల్ల యుద్ధములో విజయము సాధించు పద్ధతిని మిత్రమండలి సైనికాధికారవర్గము విడనాడినదనియు, పడమటి యూరోపులోనికి సేనలను పంపి, పడమటివైపునుండి జర్మనీకి అపాయము తెచ్చిపెట్టుటకు నిశ్చయించినదనియు తెలియుచున్నది.

ప్రపంచయుద్ధగతిని మిత్రమండలికి అనుకూలముగా మార్చివేయు నిర్ణయములన్నియు ఈ సమావేశములో జరుగుచున్నవి. ఈ వారాంతంలోగా ఈ నిర్ణయములు అమలు జరుగగలవు. బ్రిటను కెనడా అమెరికా సంయుక్త రాష్ట్రముల సైనికాధికారులు కూడి జర్మనీని అణగద్రొక్కుటకు ఏయే రీతిగా యుద్ధము సాగించవలె నను విషయము సంబంధించిన వివరముల నన్నిటిని చర్చించి నిర్ధారణచేసిరి. చర్చిలు రూజ్వెల్టు గార్లు వీటిని ఆమోదించుటయే తరువాయి వాటిఫలితం యుద్ధరంగములలో వెంటనే వ్యక్తమగును.

హాల్‌గారి రాక

అమెరికా సంయుక్తరాష్ట్ర విదేశాంగ మంత్రియగు కార్డెల్ హాల్ గారు తమ రాజకీయ సలహాదారులలో ఒకరగు జేమ్స్ సి. డాక్‌గారితో సహా, లేపు క్విబెకు రాగలరు. పసిఫిక్కు సంబంధించిన విషయములలో అమెరికా సంయుక్తరాష్ట్ర విదేశాంగ శాఖవారు జేమ్స్‌సిడాక్‌గారి సలహాలనే ముఖ్యముగా గైకొనుచుందురు. క్విబెక్ చర్చిలలో తమ శాఖవారి సహాయము అవసరమైనచో, అట్టి సహాయము చేయుటకే తాము క్విబెకు వచ్చియున్నట్లు కార్డెల్ హాల్ గారు తెరుక పరచిరి.

ఉత్తరాఫ్రికాలో జీరో డి గాలుల ఆధిపత్యమున ఏర్పడిన ఫ్రెంచివాస్యవిమోచన సంఘమును గుర్తించి, ఫ్రాన్సు బయటనున్న ఫ్రెంచిదేశముల వ్యవహారములను దానికి అప్పగించుటను గురించి హాల్ గారు బ్రిటిషు విదేశాంగ మంత్రియగు ఈడెను గారితో సంప్రతించగలరు.

ఈడెనుగారు చర్చిలు రూజ్వెల్టుగార్లతో నిన్నరాత్రి కొన్ని గంటలసేపు మాట్లాడి మరల నేడు వారం ఉదయం కొన్ని గంటలు సంభాషణలు సాగించిరి. అట్లాంటిక్ ఛార్టరు మిత్రమండలి ఆచరణలో పెట్టునను ప్రకటనయొక్క విలువను పెంచునని యుద్ధానంతరము బ్రిటను రష్యా అమెరికా సంయుక్తరాష్ట్రముల మధ్యనుండు సంబంధమును గురించి గూడ ప్రకటన వెలువరింపనియు రాయిటరు ప్రత్యేకవిలేఖరి తెప్పుచున్నాడు.

ఆస్ట్రేలియ పక్షదేశములకు సంధివర్తులు

ఇంతవరకు శత్రుపక్షమునుండి ఇప్పుడు యుద్ధము చాలించి మిత్రమండలితో రాజీపడగోరు దేశములకు మిత్రమండలి ఎట్టి ప్రశ్నోత్తరము తెలియజేయ వలెనో క్విబెక్ సమావేశంలో తీర్మానమైనట్లున్నది.

ఇంతవరకు చర్చిలలో పొద్దున్న అధికారు లాక్రమైనను ఫలాని అంశములు చర్చింపబడెననికాని ఫలాని విధముగా నిర్ణయించిరని కాని ఒక్క మాటయైనను చెప్పలేదు. సంపూర్ణంగా మౌనభావము వహించియున్నారు. ఇక్కడనున్న పత్రికావిలేఖరులకు లెక్కలేదు. రష్యా వైపాల పత్రికల రిపోర్టులుకూడ చాలామంది కాచుకొనియున్నారు. సమావేశతీర్మానములను గురించి అతి ముఖ్యమగు వార్తలను వారు త్వరలో తమ దేశములకు పంపగలిగి యుందురు. మిత్రమండలిపై ధర్మపక్షమని శత్రువు ఆక్రమణగుపందున్న దేశములకు నమ్మకము పుట్టించు ప్రచారము విశేషముగా జరుగును.

ఈడెను రష్యాపోవడమును

క్విబెకులో చర్చిలు రూజ్వెల్టుగార్లు గానిచిన సంభాషణలను నివేదించుటకు గాను బ్రిటిషు విదేశాంగమంత్రియగు ఈడెను గారు విమానంమీద రష్యాపోవడమును జరుగును."

హిందువా, ముస్లిమా?

శవ సంస్కారంగురించి హిందూముస్లిం రాజీ

కటక్, ఆగస్టు 18:—

డా॥ మన్‌గోవిందుగారి ఉదయం దేహాన్ని దాటించారు. ఆ మృతిదేహానికి తమ తమ ధర్మశాస్త్రాల ననుసరించి అంత్యక్రియలు జరగాలని హిందువులు ముస్లింలు వివాదపడ్డారు. చదరు విషయం జిల్లామేజస్ట్రేటు వారికావల్లింది. 'చనిపోయిన మన్‌గోవిందుగారికి పంతులేదు', ఖాన్ బహదూర్ ముషాహిబ్‌ఖాన్ (ఎస్. డి. ఒ.) కటక్ పురపాలకాధ్యక్షులైన పండిత్ మోతీలాల్ తేకూగారి మధ్యవర్తిత్వానికి ఉభయులూ ఒప్పందమయ్యారు. 'రామనామ సత్యమ్' అని హిందువులూ, 'అల్లాహో అక్బర్' అని ముస్లింలూ కేకలు వేస్తూ శవంవెంట పోగా ఎ. ఆర్. పి. ఉద్యోగులు. ఆ కళేబరానికి హిందూ, ముస్లిం శ్మశానాల మధ్య అంత్యక్రియలు చేశారు. అంతటితో వివాదము ముగిసింది.

ఈవార్త అధికారిత్వా గ్రహపడలేదు. కాని విషయపరిజ్ఞానముగల ప్రముఖులందరు ఈడెనుగారి రష్యాప్రయాణము నిశ్చయమనియే అనుచున్నారు.

ఇటలీని జయించుటకష్టసాధ్యంకాదు

సిసిలీలో ఇటలీనిగూడ జయించుట సులభసాధ్యమనియు, సిసిలీని జర్మనులు రక్షించుటకు పూనుకొని ఎట్లు విఫలమయ్యారు అట్లే ఇటలీలోను అవిధముగా నే విఫలులు కాగలరనియు మిత్రమండలి సైనికాధికారులకు నమ్మకము కుదిరినది. సముద్రాధిపత్యము విమానబలాధిక్యత గల మిత్రమండలి ఇటలీలో సిసిల్యన కుత్తరమున గాని లేదా దక్షిణమునగాని తన ఇష్టమువచ్చిన కోట సేనను దింపగలదు. పర్వతమయమైన సిసిలీలో మిత్రమండలి తన టాంకు బలాధిక్యతను ఎక్కువగా వినియోగించ వలకపోయెను. ఇటలీలోపూర్తిగా వినియోగించగలదు.

ఇటలీని జయించుట కష్టమైన పనిగా కనబడుటలేదు. కనుక ఇటలీమీట అటుంచి పడమటి యూరోపులో ముందుగా మిత్రమండలి యుద్ధము ప్రారంభించునను నమ్మకము ప్రబలముగానున్నది. ఇటలీద్వారా జర్మనీలో ప్రవేశించుట కన్నా పడమటి యూరోపు ద్వారా జర్మనీలో ప్రవేశించుట సులభము.

ఆల్జీయర్సు లేదా మొరాక్కోద్వారా మిత్రమండలి ఇటలీని తీవ్రముగా మొదలించిరట. ఇటలీ వాసులు మాత్రమే యుద్ధము కోరుచేరు. వారు జర్మనులు అచ్చట యుద్ధమునకు తలపడిరి. ఆయుధబలముతోపాటు ధర్మబలము సగల మనైస్థైర్యము టిమరుట నిలవలేక పరువుపెట్టిరి. జర్మనులను తరిమివేయుటకుగాను సిసిలీలో వారు గ్రహించిన పట్టణములను పూర్తిగా ధ్వంసము చేయవలసివచ్చెను. ఇటలీలో జర్మనులకు లను పోరనిచ్చిన అక్కడనే ఇదేప్రకారము జరుగును."

నూలు, వస్త్రములకు గరిష్టధరలు

సిసిలీలో రెండు జర్మను డివిజనుల నష్టం

ఉత్తరాఫ్రికా, ఆగస్టు 19:—

సిసిలీలో యుద్ధం సమాప్తమైనది. ఇటలీ దక్షిణభాగంలోని సన్నని భూభాగం మీదుగా పారిపోవుచున్న జర్మనుసేనలపై నిన్నటి దినమంతయు మిత్రవిమానాలు నిరంతరంగా విధి విరామంలేకుండా బాంబులు జేయుచుండి యుండెను. అనటి రైలు రోడ్లు, గంతెనలు రస్తాలు, లేవులు సర్వనాశనం చేయబడెను.

అమెరికను యుద్ధనావలు నిన్న ఇటలీ కోస్తాలోని జియోయియా టారోమీదన పార్శ్వమీదను ఫిరంగులను కాల్చుచున్నవి. జియోయియా సింధుశాఖలో బ్రహ్మాండముగా ప్రేలుడుశబ్దములు విన్పించెను. ఐంతెనలమీదను, విద్యుచ్ఛక్తి యంత్రాగారముల మీదను ఫిరంగులు కాల్చబడెను. ఇటలీ లేవులమీద అమెరికను యుద్ధనావలు ఫిరంగులను కాల్చుటకిదియే మొదటిపర్యాయం.

మెస్సీనా జలసంధికి యిరువైపులనుండి యు ఉభయ పక్షములవారును ఫిరంగులను అప్పుడప్పుడు కాల్చుచున్నారు.

సిసిలీలో శత్రుసైనికనష్టం

సిసిలీ యుద్ధంలో గాయపడిట్టి, బైదీలుగా పట్టుబడినట్టి, హతులైనట్టి మొత్తం జర్మనుసేన రెండు డివిజనులవరకు కలదని అంచనా వేయబడెను. ఇటాలియనులకు 6 వ సైన్యం యావత్తు నాశనమైంది. ఇటాలియను లతాలూకు 6 వ సైన్యం ఇదివరకే నిర్మూలమైనది. వానిలో 130 వేలమంది ఇటాలియను సైనికులు కలరు. అదే 9 డివిజనులుగా నిలపబడెను. ఈ 6 వ సైన్యానికి 1700 ఫిరంగులు 150 టాంకులు కలవు.

చాలా జర్మనుటాంకులు మిత్రసేనలకు వశమైనవి.

ఈ సేనుహావరుకు అభినందనము

సిసిలీ దండయాత్రలో గెల్చాండినందుకు యీ సేనహావరు సేనానిని అభినందించుచు జార్జి చక్రవర్తిగారును ప్రెసిడెంటు రూజ్‌వెల్టుగారును సందేశములను పంపిరి.

భారత అసెంబ్లీ సెషను ముగింపు

ఢిల్లీ, ఆగస్టు 19:—

భారత అసెంబ్లీ సభలో యీవారళ కూడా ఢిల్లీ విశ్వవిద్యాలయము బిల్లు రెండవ పఠనము మీదనే చర్చ జరిగింది. ఈ బిల్లును యీ నెల 24 వ తేదీన పరిష్కారస్థారనిన్నీ బహుశా ఆ వారే అసెంబ్లీ సెషనును కూడా ముగిస్తారనిన్నీ సభ్యుల సంభాషణలవల్ల తెలిసింది.

మెసినాసంధికి ఇరువైపుల ఫిరంగి బారులు

సిసిలీలో రెండు జర్మను డివిజనుల నష్టం

ఉత్తరాఫ్రికా, ఆగస్టు 19:—

సిసిలీలో యుద్ధం సమాప్తమైనది. ఇటలీ దక్షిణభాగంలోని సన్నని భూభాగం మీదుగా పారిపోవుచున్న జర్మనుసేనలపై నిన్నటి దినమంతయు మిత్రవిమానాలు నిరంతరంగా విధి విరామంలేకుండా బాంబులు జేయుచుండి యుండెను. అనటి రైలు రోడ్లు, గంతెనలు రస్తాలు, లేవులు సర్వనాశనం చేయబడెను.

అమెరికను యుద్ధనావలు నిన్న ఇటలీ కోస్తాలోని జియోయియా టారోమీదన పార్శ్వమీదను ఫిరంగులను కాల్చుచున్నవి. జియోయియా సింధుశాఖలో బ్రహ్మాండముగా ప్రేలుడుశబ్దములు విన్పించెను. ఐంతెనలమీదను, విద్యుచ్ఛక్తి యంత్రాగారముల మీదను ఫిరంగులు కాల్చబడెను. ఇటలీ లేవులమీద అమెరికను యుద్ధనావలు ఫిరంగులను కాల్చుటకిదియే మొదటిపర్యాయం.

మెస్సీనా జలసంధికి యిరువైపులనుండి యు ఉభయ పక్షములవారును ఫిరంగులను అప్పుడప్పుడు కాల్చుచున్నారు.

సిసిలీలో శత్రుసైనికనష్టం

సిసిలీ యుద్ధంలో గాయపడిట్టి, బైదీలుగా పట్టుబడినట్టి, హతులైనట్టి మొత్తం జర్మనుసేన రెండు డివిజనులవరకు కలదని అంచనా వేయబడెను. ఇటాలియనులకు 6 వ సైన్యం యావత్తు నాశనమైంది. ఇటాలియను లతాలూకు 6 వ సైన్యం ఇదివరకే నిర్మూలమైనది. వానిలో 130 వేలమంది ఇటాలియను సైనికులు కలరు. అదే 9 డివిజనులుగా నిలపబడెను. ఈ 6 వ సైన్యానికి 1700 ఫిరంగులు 150 టాంకులు కలవు.

చాలా జర్మనుటాంకులు మిత్రసేనలకు వశమైనవి.

ఈ సేనుహావరుకు అభినందనము

సిసిలీ దండయాత్రలో గెల్చాండినందుకు యీ సేనహావరు సేనానిని అభినందించుచు జార్జి చక్రవర్తిగారును ప్రెసిడెంటు రూజ్‌వెల్టుగారును సందేశములను పంపిరి.

రండు.

నేల్సన్ పోరియములు
స్టోరులు
సొసైటీలు
బ్యాంకులు
వగైరాలు.
సందర్శింపుము.

అనట
చేనేత రంగుచీరలు
ధోవతులు, చొక్కా
గుడ్డలు వగైరాలు
కంట్రోలు ధరలకు
దొరకును.

హెచ్చువాన్యము
తక్కువ ధరలు

మద్రాసు హ్యాండ్‌లూం వీవర్సు ప్రొవిన్షియల్ కోఆపరేటివు సొసైటీ లిమిటెడ్, 158, హామ్టురోడ్డు, మద్రాసు

టెండర్లు

వంటచెరుకును సరఫరాచేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. ఆఖరు తేది 25-8-43. నెలకు దాదాపు 1500 టన్నులు కావలెను. వివరాలకు, మద్రాసు హోటల్సు అసోసియేషన్, 289, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

అమ్మకము

మావద్ద మంచిస్థితిలోనున్న నల్లని తగరంరేకుల సెకండ్‌హ్యాండ్ ఆయిల్ టిన్నులు భారీగా కలవు. కావలసినవారు మాకు వ్రాసి తెలిసికొనవచ్చును.

మోడి వనస్పతి మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, బెగామాబాద్ యు. పి.

Modi Vanaspati Mfg. Co.,
Begamabad. U. P.

ప్రకటన

అనంతపురంజిల్లాబోర్డులో 1943-44 సంవత్సరమునకు క్రింద కనిన పదవుల ఖాళీలకు, బ్రాహ్మణ, బ్రాహ్మణేతర, ముస్లిం, క్రిస్టియన్, షెడ్యూలుజాతి, యోగ్యతలుగలిగిన క్యాండిడేట్లు 5-9-1943 తేదీలోగా అధ్యక్షునకు దరఖాస్తులు పంపుకోవలెను. దరఖాస్తు నమూనాకు 0-1-6 కవరు శెక్రటరికి పంపి తెప్పించుకోవలెను.

1. సబ్‌మాస్టాలు, 2. టైపిస్టు యిన్ స్పెక్టర్లు, 3. సెకండ్‌గ్రేడు టీచర్లు, పురుషులు, స్త్రీలు, 4. హయ్యర్‌గ్రేడు టీచర్లు (పురుషులు, స్త్రీలు) 5. యల్. టి. లేక బి. యి. డి. అసిస్టాంటులు, 6. ఓవరుసీయర్లు.

అనంతపురం జిల్లాబోర్డు ఆఫీసు, 17—8—43. } వైడి లక్ష్మయ్య, అధ్యక్షులు.

జాతకఫలములు

మీ జనుమతేదీ వేళగాని, ఉత్తరం వ్రాయువేళగాని, జాతకచక్రముల నకలుగాని పంపినచో, మీ శరీరాకృతి స్వభావములు-ధనాదాయము-సోదర సోదరీలు-మాతృసుఖము - విద్య - గృహ భూయోగములు - వివాహము - దాంపత్యానురాగము - సంతానము - పితృ సౌఖ్యము-ఆయుర్దాయము - ఏ వృత్తిలో జీవనం చేయువచ్చియు - లాభాలాభములు - వ్యయం - మొదలగు శుభాశుభములతో రు 8-0-0 లకు V. P. చేయబడును. ఇది నచ్చినచో పూర్తి జాతకమునకు అర్డరు యిచ్చిన దళాంతర్దశలతో కూడా వ్రాయుటకు రు 10-0-0 లు అవును. ఒక సంవత్సర ఫలం సగటున రు 1-0-0 మాసవారీగా సంవత్సరానికి రు 8-0-0.

ఇంకా వివరములకు మా లేట్లపట్టికి వ్రాయవలెను.

ప్రొఫెసర్ వి. కె. శర్మ,
శర్మ జ్యోతిషాలయం, విశాఖపట్నం.

మరణించినవారితో మాట్లాడుట

మృతినొందిన మీ బంధుమిత్రులతో మాట్లాడవచ్చును. వారి సహాయంతో మీకోరికలను నెరవేర్చుకొనండి. వివరాలు ఉచితం. జాబులు ఇంగ్లీషులో ALL INDIA SPIRITS BUREAU, P.B. 233, LAHORE. 1(2-111)

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్‌స్యూరెన్సు సొసైటి లిమిటెడ్

హెడ్డాఫీసు - మద్రాసు.

1942 సం॥రపు ఫలితాల సంగ్రహం

ప్రీమియం రాబడి	రూ. 3,83,022-12-0
జీవితఫండుకు చేర్చినది	రూ. 2,82,421-8-5
జీవితఫండు	రూ. 12,90,484-1-7
ఆస్తులు	దాదాపు 14 లక్షలు

విద్యా, వివాహపు యెండోమెంటు పాలసీల ఆకర్షణీయమైన స్కీములకు వ్రాసి తెలిసికొనుడు.

RANIPEN
RANIPEN
KALES SALES ASSOCIATION

గంటలపంచాంగం

స్వభాను సం॥ శ్రావణ బ॥ షష్ఠి 1943 సం॥ ఆగస్టు 21 శనివారం

శ॥ ష॥ మ॥ 8-31 ఆశ్వి ఉ 10-50 వర్జ్యం ఉ 6-54 ల 8-28 వ.

బ॥ సప్తమి ఆగస్టు 22 ఆదివారం

ఆ॥ ష॥ మ॥ 2-56 భర ఉ 10-53 వర్జ్యం రా 11-8 ల 12-46 వ. స్మార్తమాధ్వ శ్రీకృష్ణజన్మాష్టమి.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ శ్రావణ బ॥ పంచమి శుక్రవారము

నూలు, బట్టల ధరలు

బట్టల ధరలకును నూలు వెలలకును గరిష్ఠప్రమాణమును నిర్ణయించుచు టెక్స్‌టైలు కమిషన రిపుడు ప్రకటించిన యుత్తరువు నూలుబట్టల వ్యాపారమునం దిటీవల వ్యాపించియున్న సందిగ్ధస్థితిని చాలవరకు తొలగించును. ప్రభుత్వము వారు వీని వెలలకు పరిమితుల నిర్ణయింపదలచిరని దెలిసినప్పటినుండియు, టోకుబట్టల వ్యాపారము ఇంచుమించు స్తంభించిపోయినది. ప్రభుత్వమువారు నిర్ణయింపదలచిన ధరలెట్టివో దెలియకపోవుటచే, వర్తకులు మిల్లులనుండి నూలునుగాని బట్టనుగాని బటువాడా చేసుకొనుటకు జంకుచుండిరి. నూలు లేక చేమగ్గములు గూడ మూలబడుటకు ప్రారంభించినవి. ఆగస్టు 31 వ తేదీకి దరిమిలాను బేళ్లరూపమున ప్రాతనరు కేమాత్రము వర్తకుల వద్ద నిలువయుండరాదని ప్రభుత్వవారు గావించిన యుత్తరువు వర్తకులను మరింత భయపెట్టినది. ప్రభుత్వమువా రిపుడు, తాముద్దేశించిన గరిష్ఠధరలను ప్రకటించుటవలనవర్తకులిక ధైర్యముతో వ్యాపారమును సాగించుకొనవచ్చును. ఇంతవరకును మిల్లులనుండి బటువాడా చేసుకొనని సరకునకు గూడ కొత్త గరిష్ఠధరల ప్రకారమే లెక్కగట్టించి ఇప్పించుటకును, వర్తకుల వద్ద 'బేళ్ల'లో నిలువయున్న సరకును సరసమగు ధరకు తామే కొనుటకు హామీచేయుట వలనను, వర్తకులు అనవసరముగ నెట్టి నష్టములకును గురికాకుండ ప్రభుత్వము వారు సదుపాయ మొనర్చిరి.

కాని, కమిషనరుగారి పుడు నిర్ణయించిన గరిష్ఠధరల గాంచినచో ప్రజాబాహుళ్యము మాత్ర ముత్సాహము జెందుటకెట్టి యవకాశమును గనుపింపదు. గత రెండు వత్సరములలో, అందును ముఖ్యముగ గడచిన 14 వెలలలో బట్టలధరలు అకారణముగ, విపరీతముగ హెచ్చిపోయినవి. సంగ్రామారంభపు వెలలతో పోల్చినయెడల నివి కొన్ని సందర్భములలో అయిదు రెట్లు గూడ హెచ్చెను. ఈ వెలలు తగ్గించి, ప్రజాబాహుళ్యమున కందుబాటులోనికి దెచ్చినగాని, భరింపశక్యము గాదని దేశము గగ్గోలు పెట్టినది. అందుచే భారతప్రభుత్వన భ్యదు, బొంబాయియందు ప్రసంగించుచు "చౌకబట్ట ఒక్క పేదల కే గాదు. ప్రజలందరకు గూడ బట్టకు చవుక ధరలకందుబాటుచేయుట ప్రభుత్వం వారి లక్ష్య"మని ప్రకటించినపుడు ప్రజలందరు తమకష్టములుగట్టెక్కునని గంపెడంత యాశ పెట్టుకొనియుండిరి. ప్రభుత్వమువా రిపుడు ప్రకటించిన గరిష్ఠధర లాయాశను చాలవరకు శిథిల మొనర్చును.

ఈ గరిష్ఠధరలు, మూడు నెలల క్రిందటి బజారు వెలలకంటె కొంచెము తక్కువగ నున్నవను మాట నిజమే. కాని ప్రజల శక్తికి మాత్రమింకను చాల అతీతముగనే యున్నవి. ప్రత్తిధరలతో పోల్చిన యెడల, నింత హెచ్చుధరలకు అవసరము గూడ కనుపింపదు. 1939 సం॥తో పోల్చినయెడల నేటి ప్రత్తిధరలు మూడు రెట్లు మాత్రమే హెచ్చెను. కార్మికుల వేతనములు మొదలగునవి రెట్టింపుగనైన హెచ్చలేదు. కనుక, న్యాయముగ జూచినచో, బట్టలధరలిపుడు రెండు, రెండున్నర రెట్లకంటె నేమాత్రము హెచ్చనక్కరలేదు. అయినను సంగ్రామారంభపు రోజులలో రు 3-8 0, రు 5, రు 7 వెలలు గల 10, 20, 40 నెంబర్ల నూలుకు ప్రభుత్వమువా రిపుడు రు 13-10-6 లు, రు 17-8-9 లు, రు 25-5-6 లు చొప్పున గరిష్ఠ ధరల నిర్ణయించిరి. పౌను 1-కి 8—10 అణాలలో నుండెడి బట్టలకు రు 1-10-9 నుండి రు 2-3-0 ల వరకును ధరల కనుమతించిరి. వెనుకటి ధరలకంటె నివి ఇంచుమించు నాల్గు రెట్లు. ఇవియైనను, మిల్లులు విక్రయించుటోకు ధరలు మాత్రమే. రవాణా చార్జీలక్రిందను లాభములక్రిందను, మధ్యవర్తకులు వీని కింకను నూటికి 20 వంతుల వరకు చేర్పవచ్చును. వానిని కూడ కలుపుచో ప్రజలిపుడు "దుర్భర మ"ని గోలపెట్టుచున్న విపరీతపు ధరలకును వీనికిని వ్యత్యాస మత్యల్పము. వీనికంటె కొన్ని సందర్భములలో వర్తకులు తమంతట తాముగ గత రెండు మాసములలోను తగ్గించిన వెలలే సరసముగ నున్నవి.

ప్రభుత్వమువా రిపుడు నిర్ణయించినది గరిష్ఠపు వెలలు మాత్రమే ననియు, వీలగుచో మిల్లుయజమానులింతకంటె తక్కువ వెలలకు విక్రయించుటకు ప్రతిబంధకము లేదనీ అధికారులు చెప్పవచ్చును. కాని ప్రభుత్వమువారు సరసమగు వెలయని నిర్ణయించిన పిదప, మిల్లుయజమానులు అంతకు తక్కువ ధరలకు విక్రయించుటకు యత్నించుట చాలా అరుదు. ఈ ధరలనే స్థిరపరచుటకు వారుగూడ యత్నింతురు. కనుక, ప్రజలందరకు సరసమగు ధరలకు బట్టల సందుబాటు చేయు ప్రయత్నము దీనితో, తాత్కాలికముగనైన భగ్నమొనర్పబడెను. టెక్స్‌టైలు బోర్డును ఇంచుమించు మిల్లు యజమానులతో నింపివేసినపుడే, "చవుకబట్ట సప్లయి" విధానమును వారు భగ్నమొనర్చెద రను అనుమానమును పలువురు వెల్లడించిరి. అదియే నిజమగుచున్నది. ప్రభుత్వము ఖాదీబట్టలసమస్యను సరిగ పరిష్కరింపవలె ననినచో నీ గరిష్ఠపు రేటుల నింకను చాలవరకు తగ్గింపవలెను. ఇందుకుగాను టెక్స్‌టైల్ బోర్డునందు చేనేత పారిశ్రామికులకును, ప్రజాప్రతినిధులకును తగినంత ప్రాతినిధ్య మొసగుటవసరము.

ఇటలీ దక్షిణాగ్రం శత్రుసేన ఖాళీచేస్తోంది

సిసిలీనుంచి ఫిరంగిగుండ్ల వర్షం

ఆల్జీర్సు, ఆగస్టు 20:—

ఇటలీ దక్షిణాగ్రములోని రెగ్గియోడి కాలాబ్రియావద్దకు అక్షసేనలు చేరెను. కాని, ఆ ప్రదేశమునకూడా ఖాళీచేసి అచటినుండి 20 మైళ్లు ఉత్తరంగా ఉన్న పాల్మీకి ఆశ్రయ సేనలు చెదలిపోయెను.

ఇటలీ దక్షిణాగ్రముమీద మిత్రవిమానాలు నిరంతరంగా బాంబులు కురిపిస్తున్నాయి. సిసిలీతోస్తానుండి నిరంతరంగా ఫిరంగులను బారుచేసి కాలుస్తున్నాయి. ఇదిగాక అమెరికను యుద్ధనావలుకూడా సముద్రం మీదనుండి ఫిరంగులను కాల్చుచున్నవి.

రష్యా యుద్ధం:

ఖార్కావు ప్రదేశమున జర్మను తిరోగమనం

స్టాలయా రస్సావద్ద యుద్ధ ప్రారంభము

మాస్కో, ఆగస్టు 19:—

"ఖార్కావుకు చుట్టు ప్రక్కల స్థలములనుండి జర్మను సైన్యం టాంకు డివిజనులతో సహా పారిపోవుచున్నది. ఈ తిరోగమనం చాలా విస్తారమైన ప్రదేశమునుండియే గాని ఏదోఒక స్థలమునుండి మాత్రమే కాదు కాబట్టి మాకు నిన్న చేకూరిన విజయము స్వల్పమైనదని త్రోసివేయదగినదికాదు." అని రష్యను రేడియో బుధవారము రాత్రి ఒక ప్రకటన చేసెను.

రష్యను సైనికబలయము ఖార్కావు నగరము చుట్టుబిగియుచున్నది. గాయపడి ఇప్పుడే కొద్దిగా తేరుకొనుచున్న సైనికు అను కూడ నగిరరక్షణకుగాను శత్రువు నియమించుచున్నాడు.

రెండు రైలుమార్గముల కొరకు పోరాటము

ఖార్కావు నుండి బయటకు పోవు రైలుమార్గము లిక రెండుమాత్రమే, జర్మనుల చేతిలో మిగిలియున్నవి - ఖార్కావు నుండి క్రిమియాకు పోవుమార్గము, ఖార్కావునుండి నీప్రోపెట్రోవస్కుకు పోవుమార్గము. వీటి రెండిటిని గూడ ఛేదించుటకు రష్యనులు ప్రయత్నము మొదలుపెట్టిరి. ఖార్కావుకు 10 మైళ్ళ ఆగ్నేయమువరకుఇది ఒకే మార్గంగా నుండి, అచ్చట రెండుగా చీలుచున్నవి.

విమానపోరాటములు టాంకు యుద్ధములు తీవ్రతరములైనవి.

ఖార్కావుకు ఆగ్నేయమున చుసుయేవు నుండి ముందుకు వచ్చిన సోవియటుసేన, జిమీవు ఆక్రమించుటతో ఆగలేదు. జిమీవును పట్టుకొను కార్యంలో డాన్టజునది ఒడ్డు చాలా మేరను శత్రురహిత మొనరించెను. జిమీవునుండి ఖార్కావు-క్రిమియా రైలుమార్గమున గల లోజవయా వంకకు సోవియటు బలము ఉరకడిగా వచ్చుచున్నది.

కీవు మార్గములవైరష్యనుల దృష్టి

యూక్రేను ముఖ్యపట్టణమగు కీవు వంకకు సుమీమీదుగా ఒకరైలు మార్గమున, పోల్టావామీదుగా ఒక రైలుమార్గమును గలవు. సుమీ ఖార్కావుకు ఉత్తరమునకై పోల్టావా ఖార్కావుకు నైరృతి. సుమీ పోల్టావాలనుకై వసము చేసికొని కీవుకు పడమరగా పోవు ఈ రైలుమార్గముల రెంటిని స్వాధీన పరచుకొనుట సోవియటు లక్ష్యము. యూక్రేను లో బొగ్గు ఇనుము పరిశ్రమలకు నిలయమగు నీప్రోపెట్రోవస్కుకు పోవు రైలుమార్గము చేజిక్కిన మగుత్తుణము సోవియటుసేన నీప్రోపెట్రోవస్కు వంకకు పురోగమనము ప్రారంభించును.

లెనిన్గ్రాడు రంగం

లెనిన్గ్రాడు రంగంలో ఇల్మెన్ సరస్సువద్ద స్టారయా రస్సా పట్టణమును రెండు వైపుల నుండి కత్తెర వ్యూహముగా వచ్చి నొక్కివేయుటకై చాలాకాలమునుండి యోచించి నిశ్చయించుకున్న కార్యక్రమమును ఆమలుపరచుటకు రష్యనులు ప్రారంభించినిరని జర్మనులేడియో ఇట్లు బయటపెట్టినది. "స్టారయారస్సాకు ఉత్తరమునను దక్షిణమునను నున్నిన్నమధ్యాహ్నం రెండువందల రష్యన్ టాంకులు యుద్ధమునకు నడచెను. నేటి ఉదయం యుద్ధము తీవ్రతరమైనది.

నిన్న రష్యాలో అన్ని రంగములలోను 90 జర్మను విమానములు కూలినవి.

ఆక్రమిత రాజ్యాలలో మిత్రసేనానుల ప్రభుత్వం

లండను, ఆగస్టు 19:—

ద్వితీయ యుద్ధరంగమును సాగించుటకు కావలసిన సైనికోద్యోగులను తయారుచేసెడి కాలేజీకి అధికారియగు ఒకసేనాని యిట్లు చెప్పెను.

యూరోపు ఖండంమీదకు మిత్రసేనలు దండయాత్ర సాగించి కొన్ని ప్రాంతాలను ఆక్రమించినప్పుడు, ఆ ప్రాంతాలలో తాత్కాలికంగా మిత్రమండలి సైనికాధికారులే ప్రభుత్వం చలాయిస్తూ ఉంటారు. న్యాయబద్ధమైన ప్రభుత్వము అచట ఏర్పడినప్పుడు, ఆ ప్రభుత్వమునకు పరిపాలనాధికారము ఒప్పజెప్పబడును. అంతవరకు మిత్రమండలి సైనికాధికారులే పరిపాలన చేస్తూ ఉంటారు.

ఉత్తరాఫ్రికాకు, సిసిలీకి పంపబడిన సైనికోద్యోగులు చాలామంది యీ కాలేజీలో శిక్షణపొందినవారై యున్నారు. ఈ విధంగా శిక్షణపొందిన వారిలో అమెరికనులు, కెనడా దేశీయులు, దక్షిణాఫ్రికావాసులు, ఇతర మిత్రరాజ్యాలవారు కలరు. ఇంకా కొందరు శిక్షణ పొందుచున్నారు.

భారత - సింహళముల సన్నిహిత సంబంధం

తమ ఉద్యోగబాధ్యతలగూర్చి శ్రీ ఆనేగారి వివరణ

చెన్నపురి, ఆగస్టు 20:—

'భారతీయులు, సింహళులు బ్రిటిషువారి వాగ్దానములపై ఆధారపడి స్వతంత్రమును పొందవలసియున్నది. మన రెండు దేశములు కలసి ఏకకంఠముతో అడిగిన అది మనకు అందరానిదికాదని నా అభిప్రాయము' అని సింహళమున భారతప్రతినిధిగా వెళ్లుచున్న శ్రీ ఎం. ఎస్. ఆనేగారు నిన్న రాత్రి వై. ఎం. సి. ఎ.లో ఒసగినవిందులో చెప్పిరి.

ఇరుదేశములయందలి అధికారితత్రులుకలసికూర్చొని మంచిచెడ్డల పరిష్కరించుకొన్నచో ప్రభుత్వముల వ్యవహారము సులభమగునని స్వతంత్రము కలిగినను, వంతెత్తు తనమునగాక కలిమిడిలో ప్రయోజనమున్నదని ఆనేగారు చెప్పిరి.

భారత సేవాసంఘంవారి విందు

శ్రీ ఆనేగారికి భారతసేవా సంఘసభ్యులు నిన్న పాయింట్రం రాయపేటలో తేనీటి విందు చేశారు.

శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు స్వాగతమిస్తూ ఇల్లా చెప్పారు: "మీరు దక్షిణ భారతంలోని కాందిశీకులకు మీ చేత సైనతరరక్ష చేసినసేవకు కృతజ్ఞులము. మీ నూతనోద్యోగమునకై మీకు అభినందనములు. భారత ప్రభుత్వమునకు 'పేర్లను' పెట్టుటలో ప్రత్యేకమైన నేర్పుగలదు. విదేశాలలోని భారత ప్రతినిధులను కొన్నాళ్లు ఏజంట్లు అనిరి. ఆపై ఏజెంటు జనరల్, హైకమిషనరు, అంబాసిడర్, రిప్రజంటెటివ్ అని పేర్లనిడిరి. ఇదిగాక గవర్నరు జనరల్ ప్రత్యేక అజ్మాయిషీ క్రింద ఎక్సటర్నల్ ఎఫేర్సుశాఖ బకటి ఉన్నది. దీని స్థాపనలో దురుద్దేశ్యములకలదు. మీ ఉద్యోగవిధులేవో మాకు తెలియదు. ఆ శాఖవారు మటుకు మీ చర్యలలో జోక్యము కల్గించుకొనకుండ మీరు చూచుకొనగలరను విశ్వాసము మాకుకలదు. ఇక సింహళమందలి భారతీయుల, కార్మికుల సాంఘిక వివయమై మీరు శ్రద్ధతీసుకొని వారికి న్యాయము జరుగునట్లు చూచెదరుగాక. సింహళ భారతదేశముల స్నేహమును మరింత పెంపొందించుటకు మీరు తోడ్పడెదరని ఇతర అధికారులకు రాయబారులకు మీ పరోక్షదాతక్కువకాదనిరి.

శ్రీ ఆనేగారి సమాధానం

శ్రీ ఆనేగారిల్లా సమాధాన మిచ్చారు. "మీ ఆదరవాక్యములకు కృతజ్ఞుడను. శ్రీ రావుగారు తెలిపిన వివిధ అంశములకు నూత్న్య విషయములకు సమాలోచితమగు సమాధానము సేనిప్పుడు ఇవ్వలేక పోవచ్చును. నా ఉద్యోగమునకు సంబంధించిన భాగములను 'ఇన్‌స్ట్రుమెంటు ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్స్'తో శ్రద్ధగాచూచితిని. సింహళ భారత ప్రభుత్వముల మధ్యజరుగు సుత్తర ప్రత్యుత్తరములు నా కార్యాలయమునకు రాకుండ పోజాలవు. ఒకతరి ప్రభుత్వం ఆసమర్థుడనైనన్నదను విమర్శకు గురి అయినను విదేశస్థ భారతీయుల విషయమున ప్రస్తుతము ప్రజలయొక్క ప్రభుత్వమువొక్క దృష్టి ఒకేవిధమున యున్నది. ఇందుకు విదేశాంగ సభ్యుడు అసెంబ్లీలో చేసిన ఉపన్యాసమే నిదర్శనం. సింహళ భారతదేశముల సంబంధము సన్నిహితమగుటకు, శాశ్వతమైనకు కృషియొనర్తును. స్నేహసంబంధముల చిరతర మొనర్చుటకు పాటుపడెదను. సింహళ మందలి భారతీయులకు ఇతరులతో పాటు న్యాయము జరుగవలెననియే మనము కోరుచున్నాము. మనమేమియు ప్రత్యేకరక్షణలడుగుటలేదు. అందువల్ల సభ్యజాతులలో సహనసహకార నిమ్మరి మనముడుగుటలో విపరీతములేదు."

జపానుతో యుద్ధము

బ్రిటిషు అమెరికనుసహకారం

వాషింగ్టను, ఆగస్టు 20:—

బ్రిటిషుసైనికదళనాయకదళ విమానదళాధికారులు వాషింగ్టనువచ్చిరి. "జర్మనీని అణగద్రొక్కినతర్వాత జపానుతో పోరుటకు గాను బ్రిటను తనకున్న సైనికదళములను నౌకాదళములను విమానదళములను అన్నిటిని పంపగలదు." అని బ్రిటిషుప్రధాని చర్చిలుగారు పార్లమెంటులో చేసిన వాగ్దానమునుసరించి ఈ బ్రిటిషుప్రతినిధి వర్గము నియమింపబడెను. జపానుతో పోరువిషయములో బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రముల పరస్పర సహకారము పరీతిగా నుండవలెనో ఈ ప్రతినిధివర్గము విచారించగలదు. జపానుతో ఎచ్చటెచ్చట యుద్ధము సాగించవలెను అను ఒక్క విషయము తప్పితే, ఆ యుద్ధములు సప్లయిలు, సప్లయిలుసైనికులు రవాణా, చికిత్సా సౌకర్యములు, ఈ మొదలగు సమస్యల నన్నిటిని అమెరికా సంయుక్తరాష్ట్రముల సైనికాధికారులతో కలసిసమగ్రముగా చర్చించును.

బ్రిటిషు ప్రతినిధివర్గమునకు నాయకులు మేజర్ జనరల్ లెత్‌బ్రిడ్జిగారు.

జె. జె. సింగుగారి ప్రభోధం

(1 వ పేజి తరువాయి)

